తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం
25 మార్చి 2024
పేజీలు : 08
Follow :

# రక్తదానం మహాదానం..

## సామియో ఆధ్వర్యంలో రక్తదానం..

ఖమ్మం రూరల్,మార్చి 24( జనం సాక్షి)
అన్ని దానాల్లో కల్లా రక్తదానం మహదానమని సిపిఎం జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి అన్నారు.మండలంలోని ఏదులాపురం పంచాయతీ పరిధిలోని తాళ్లేసు తండాలో ఆదివారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సామియో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా 52 మంది రక్తదాతలు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తమ రక్తాన్ని దానం చేశారు.ఈ సందర్భంగా సామియో వ్యవస్థాపకుడు విజయ్ రెడ్డి మాట్లాడుతూ సామియో సంస్థ స్థాపించి మూడు సంవత్సరాలు అవుతున్నదని,ఈ మూడు సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని,ఈ సందర్భంగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్,జిల్లా కమిటీ సభ్యులు జక్కంపూడి కృష్ణ,సామియో సభ్యులు పొన్నెకంటి అనీష్, పొన్నెకంటి నరసింహారావు, గడ్డం వీరబాబు,వేర్పుల జయప్రసాదరావు,మామిండ్ల ఉమాకర్,తోట నరేష్ రెడ్డి,శ్రీకాంత్, పుల్లయ్య,మద్ది వినయ్ తదితరులు పాల్గొన్నారు.




# చిత్తశుద్ధితో ఇస్తేనే.. నిజమైన జకాత్

**ముహమ్మద్ ముజాహిద్**




**ఖమ్మం బ్యూరో, మార్చి24(జనంసాక్షి):** రంజాన్ పవిత్ర దినాలలో ముస్లిమ్ సోదరులకు జకాత్ ఇచ్చేసంప్రదాయం ఉంది. తమ ఆదాయంలో కనీసం 2.5 శాతం జకాత్ రూపంలో నిరుపేదలకు సాయం అందించాలని ప్రవక్త ఉద్బోధ. నమాజ్, జకాత్ ఇస్లామ్ మూల స్తంభాలు. జకాత్ను వ్యక్తిగతంగా చెల్లించడానికే పరిమితం కాకుండా, జకాత్ వ్యవస్థను స్థాపించాలన్నది ఖురాన్ పిలుపు. నమాజ్ను ఇంట్లోనే ఒంటరిగా చదువుకున్న దానికంటే మసీదుకు వెళ్లి సామూహికంగా ఆచరిస్తే ఎన్నోరెట్ల పుణ్యఫలం దక్కుతుంది. అలానే జకాత్ దానాన్ని వ్యక్తిగతంగా ఇవ్వడం కన్నా, సమష్టిగా వినియోగిస్తే అధిక పుణ్యం అని ఖురాన్ పేర్కొన్నది. జకాత్ డబ్బును ఏదో దానంగా ఇస్తున్నామని కాకుండా చిత్తశుద్ధిగా ఇవ్వాలి. కుడి చేత్తో ఇస్తే ఎడమచేతికి తెలియనంత గుప్తంగా ఇవ్వాలన్నది ప్రవక్త బోధనల సారాంశం. జకాత్ తీసుకునే వారికి ఆత్మాభిమానం దెబ్బతిన కుండా సొమ్ము ఇచ్చే ఏర్పాటు చేయాలి. సమష్టిగా జకాత్ ఇవ్వడం వల్ల ఈ సమస్య ఉత్పన్నం కాదు. జకాత్ సొమ్ము వల్ల ఇచ్చేవారి సంపదలు కరిగిపోవు. శుద్ధి అవుతుంది. సమాజంలో పేదరిక నిర్మూలనకు ఇది చక్కని మార్గం. 'తమ సంపదను చిత్తశుద్ధితో కేవలం అల్లాహ్ సంతోషం పొందే ఉద్దేశంతో వ్యయపరచేవారి వ్యయాన్ని మెట్టప్రదేశంలో ఉన్న తోటతో పోల్చవచ్చు. భారీ వర్షం కురిస్తే అది రెట్టింపు పంటను ఇస్తుంది. ఒకవేళ భారీవర్షం కురవక, సన్నని జల్లు పడినా అదే దానికి చాలు. మీరు చేసేదంతా అల్లాహ్ దృష్టిలో ఉంది' అని ఖురాన్ వచనం. పవిత్ర మనసుతో ఇచ్చిన జకాత్ పరిపూర్ణమైనదని సెలవిచ్చారు ప్రవక్త.



## ఆటో డ్రైవర్ చోటు నిజాయితీ కి.. సిఐ టి కర్ణాకర్ అభినందనలు..

ఇల్లందు మార్చి 24 (జనం సాక్షి న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన మ్యాజిక్ డ్రైవర్ చోటును సిఐ టి కరుణాకర్ అభినందించారు. మహబూబాబాద్ నుండి ఇల్లందుకు చోటు మ్యాజిక్ ఆటోలో ప్రయాణి స్తున్న ఇల్లందుకు చెందిన ప్రయాణికుడు ఇల్లందు చేరుకోగానే తన బ్యాగును ఆటోలో మరిచి వెళ్లిపోగా అది గమనించిన మ్యాజిక్ ఆటోడ్రైవర్ చోటు మానవత్వం చాటుకొని ఇల్లందు పోలీస్ స్టేషన్లో సిఐటి కరుణాకర్ సమక్షంలో ఆ ప్రయాణికునికి అందించడం జరిగింది. ఆటో డ్రైవర్ చోటు నిజాయితీకి సీఐ టీ కరుణాకర్ అభినందలు తెలిపారు.

## ప్రియదర్శినిలో రంగస్థల శిక్షణా తరగతులు.


3లో..

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలి..

కల్లూరు మార్చి 24(జనం సాక్షి). దేశవ్యాప్తంగా త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల రణరంగంలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రావు ,ఏనుగు సత్యంబాబు, లింగన్న బోయిన పుల్లారావులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కల్లూరు పట్టణ పరిధిలోనిడీఎన్వీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం సాయంత్రం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానుల సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు పసుమర్తి చంద్రావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగన్న బోయిన పుల్లారావు ల ఆధ్వర్యంలో జరిగింది., ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ఎవరు ఆదుకోలేదని, ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య కార్యకర్త నుంచి ఒక స్థాయి నాయకులుగా చెప్పుకునే మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ,అభిమానులు, అంతా సమిష్టిగా యుద్ధంలో పోరాడిన సైనికులు లాగా పనిచేసి ప్రజలను చైతన్యపరిచి గత ఏడాది నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కష్టపడ్డారన్నారు.కార్యకర్తలు పార్టీ శ్రేణుల అభిప్రాయాలను వారి యొక్క మనోభావాలను గౌరవిస్తూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను 100 రోజుల్లోనేముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ పార్టీలో అనేక రకాల పదవులు అనుభవించి అధికార పెత్తనం చెలాయించి, కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద కార్యకర్తల మీద అనేక అక్రమ కేసులు బనాయించి వివిధ రకాలుగా ఇబ్బందులు పెట్టిన కొంతమంది మండల స్థాయి నాయకులు అధికార వ్యామోహంతో స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం , కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వివిధ రకాల మార్గాల ద్వారా రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారని అలాంటి వారిని పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదంటూ స్పష్టం చేశారు. ఇదే తరుణంలో పార్టీ నాయకులుసభలో మాట్లాడుతుండగా సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కొత్తవారు వద్దు పాత వారే ముద్దు అంటూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి కృషిచేసిన గ్రామీణ ప్రాంతాల్లోని నాయకులు కార్యకర్తల అభిప్రాయం మేరకు సామాన్య కార్యకర్తలను చేర్చుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. రాజకీయ మనుగడ కోసం స్వప్రయోజనాల కోసం ఇతర పార్టీలలో పనిచేసిన మండల స్థాయి నాయకులను చేర్చుకుంటే మాత్రం భవిష్యత్తులో కష్టపడి గెలిపించుకున్న కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా దయానంద్ రాగమయి ఆదేశాల మేరకు వారి అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా ఖమ్మంపార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం సమన్వయంతో పార్టీ శ్రేణులంతా వ్యవహరిస్తూ అహర్నిశలు కష్టపడి పని చేస్తామని స్పష్టం చేశారు. "కొత్తవారు వద్దు పాత వాళ్ళే ముద్దు" అనే నినాదంతో సమావేశం దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ అత్తులూరి రంగారెడ్డి, కల్లూరు మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, భాగం ప్రభాకర్, ఆళ్లకుంట నరసింహారావు బొల్లం రామారావు గౌడ్ , బొప్పన శ్రీనాథ్, బొల్లం ఉపేంద్ర గౌడ్, బొడ్డు తిరుపతిరావు గౌడ్, వై కంటి శ్రీనివాసరావు, మండల మహిళా అధ్యక్షురాలు ఇజ్జ గాని శ్రీలత, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు శ్రీలం బ్రహ్మరెడ్డి,జిల్లా మైనార్టీ సెల్ జాయింట్ సెక్రెటరీ షేక్ బాజీ,చెన్నూరు మాజీ సర్పంచ్ పసుమర్తి మోహన్రావు, బూదాటి నారపరెడ్డి,కె.వి.ఆర్, రావూరి వెంకటేశ్వరరావు, తోటకూర శేషగిరిరావు, జిల్లెల్ల కృష్ణారెడ్డి, పాపబత్తి నగేష్ , నోటి కృష్ణారెడ్డి, ధరావత్ మోహన్ గుగులోత్ ప్రసాద్ , బొల్లం శంకర్ గౌడ్, దామాల రాజు, ఎరకారెడ్డి వెంకటరెడ్డి ,కళ్యాణపు వెంకటేశ్వరరావు ,కోలా నరసింహారావు, పుచ్చకాయల శ్రీనివాసరావు దిశాల నరసింహారావు, రావి హరికృష్ణ, తేలూరి లాలయ్య, మట్ట రామకృష్ణ, ఎస్కే ఖాదర్ నల్లగట్ల కిషోర్ శీలం నాగిరెడ్డి,మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## కనుల పండువగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

కారేపల్లి, మార్చి 24 (జనంసాక్షి) : కారేపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి (సంత) ఆలయంలో దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీలక్ష్మి,పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర కల్యాణం కన్నుల పండువగా జరిగింది. తిరుమలలో తితిదే నిర్వహించే రీతిలో కళ్యాణోత్సవంను వేదపండితులు మంత్రోచ్ఛరణ మధ్య జరిపారు. కళ్యాణోత్సవంలో పోతునూక నాగేశ్వరరావు- రేవతి, శ్యామల నితిన్ - స్వప్న, పెండ్యాల లక్ష్మినారాయణ-నాగమణి దంపతుల చేతుల మీదిగా కల్యాణంను వేదపండితులు ఈశ్వర శాస్త్రీ, నాగసాయి శర్మ, మల్లికార్జునశర్మ, వాసుదేవశర్మ, దేవేందర శర్మ, సోమరాజు లక్ష్మి నర్సింహరావు జరిపించారు. కల్యాణోత్సవంలో ప్రముఖ విద్వాంసులు హుస్సెన్ బృందం సన్నాయి నాదస్వరం ఆకట్టుకుంది. కల్యాణోత్సవంలో ఈవో నల్లమోతు శేషయ్య, అలయ ఇంచార్జ్ పగడాల మోహన్ కృష్ణ, సిబ్బంది జవ్వాజి రంగయ్య, గ్రామపెద్దలు చిన్ని శ్రీనివాసరావు, రావూరి పండరి తదితరులు పాల్గొన్నారు.



**అనంతారం గ్రామంలో కృష్ణుడి పెండ్లి**

అనంతారం గ్రామంలో శ్రీరాధారుక్మిణి సమేత వేణుగోపాలకృష్ణ స్వామి కల్యాణాన్ని ప్రతిసంవత్సరం హెూలీ పండుగ సందర్భంగా ఆదివాసీ కుటుంబం జారె వంశస్తులు నిర్వహిస్తుంటారు. ఈ కళ్యాణానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు గ్రామప్రభలతో తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కల్యాణం సందర్భంగా ఈ ప్రాంతంలో జాతర వాతావరణం కనిపించింది.

## కారేపల్లిలో హోలీ సంబురాలు

కారేపల్లి, మార్చి24(జనంసాక్షి) : హోలీ పండుగను కారేపల్లి మండలంలో ఆదివారం ఉత్సహంగా జరుపుకున్నారు. మోటర్ సైకిళ్ల పై తిరుగుతూ కేరింతలు కొడుతూ యువత అనందోత్సవాల మధ్య రంగులు పూసుకుంటూ సందడి చేశారు. మార్వడి సమాజ్ ఆధ్వర్యంలో కాముడి దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకిట్యాతండాలో తండా పెద్దలు కాముడి దాహనం నిర్వహించి నృత్యాలు చేస్తు సందడి చేశారు. తండాల్లో హెూలీ ఉత్సవం కనుల విందుగా సాగింది. బంజారా మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ హెూలీని జరుపుకున్నారు. చిన్నపిల్లలు సైతం హోలీలో తోటి మిత్రులపై బుక్క, నీళు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు.





## కారేపల్లిలో న్యూడెమోక్రసీ కాగడాల ప్రదర్శన

## నిజమైన దేశభక్తులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ లు

కారేపల్లి, మార్చి24(జనంసాక్షి) : కారేపల్లిలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ లు వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కాగడాల ప్రదర్శన నిర్వహించారు. కారేపల్లి ప్రధాన రహదారుల మీదిగా కాగడాల ప్రదర్శన ఇంకిలాబ్ జిందాబాద్ అంటూ సాగింది. ఈసందర్భంగా కారేపల్లి బస్టాండ్ సెంటర్ జరిగిన సభలో ఎన్డీ జిల్లా నాయకులు వై.ప్రకాశ్ మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటీష్ దాస్య సృంఖాల నుంచి విముక్తికి తమ జీవిత్యాలను త్యాగం చేశారని కొనియాడారు. నేడు పాలకులు తీరు అనాటి బ్రిటీష్ పాలనను తలపిస్తుందని విమర్శించారు. రాజ్యాంగ సంస్థలను ప్రతిపక్షాలపై ఉసికొల్పి ఎన్నికలలో అక్రమపద్ధతిలో గెలవాలని బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలను దోచుకోవటానికి కార్పొరేట్ శక్తులకు ప్రధాని మోడీ లైసెన్స్ ఇస్తున్నారని విమర్శించారు. నిరంకుశ పాలకుల విధానాలకు ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో ఎన్డీ మండల నాయకులు కోయిల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాసరెడ్డి, కావేటి నాగేశ్వరరావు, పివైఎల్ జిల్లా నాయకులు గడ్డం వెంకన్న, ఆలెం గురవయ్య, ఎర్రయ్య, నరేష్, సురేష్, సతీష్, కోటయ్య, వెంకన్న, శివయ్య, డి.రామ్మూర్తి, వై.జానకి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

**అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడన్న నేపంతో కట్టుకున్న భర్తను ప్రియుడితో కలిసి కిరాయి హంతకులతో హతమార్చిన భార్య**

**భార్యతో పాటు నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన జిల్లా పోలీస్ డీస్పీ కె.శివరాం రెడ్డి**

**నల్గొండ, మార్చి 24 (జనంసాక్షి):**
2015 సం.రంలో మృతడు అయిన వనం ఈశ్వర్ తండ్రి నరసింహకు టేకుమట్ల గ్రామం సూర్యాపేట మండలంనకు చెందిన దాసరి ఎల్లయ్య కూతురు నేరస్థురాలు అయిన నవ్య తో కుల పెద్దల సంప్రదాయం ప్రకారం వివాహం జరిగినది. వారికి ఒక పాప 4 సం. లు, ఒక బాబు 2 సం. రాలు, సంతానం కలిగినారు. గతంలో భార్యా భర్త ల మధ్య తరుచూ గొడవలు జరిగేవి, ఇట్టి విషయంలో పెద్దమనుష్యులు పంచాయతీ కూడ చేసినారు. ఆ తరువాత కొన్ని రోజులు మంచిగానే ఉన్నారు. ఇదే క్రమంలో తన ఇంటి ప్రక్కన వైన్స్ షాపులో పని చేసేటువంటి ఏ -2: కానుగు సతీష్ తో నవ్యకు పరిచయం ఏర్పడి, అక్రమ సంబందానికి దారి తీసినది. ఇట్టి విషయం కొద్ది రోజుల తరువాత నవ్య భర్త మృతుడు అఃయిన వనం ఈశ్వర్ కు తెలియడంతో భార్యాభర్తల మధ్య గొడవలు ఎక్కువగా జరుగుతుండేవి. నవ్య అక్రమ సంభందం మనసులో పెట్టుకుని ఈశ్వర్ నవ్య తరచుగా కొట్టడం, దానికి తోడు నవ్య-సతీష్ లు వారి అక్రమ సంబందాన్ని మానుకోలేకపోవడం, నవ్య, తన ప్రియుడు అయిన సతీష్ తో తమ మధ్య అక్రమ సంబంధం కొనసాగాలంటే తన భర్తను ఎలాగైనా చంపమని ప్రియుడు సతీష్ తో చెప్పగా, అప్పుడు సతీష్ నవ్యతో నువ్వు బాధపడకు ని భర్తని చంపి మన మధ్య అడ్డు తోలిగించుకుందాం అని చెప్పగా, నవ్య తన భర్త ఈశ్వర్ ను చంపడానికి ఎవరినైనా డబ్బులకు మాట్లాడుకో అని చెప్పినది.ఒక కారులో ఈశ్వర్ ను ఎక్కడికైనా తీసుకోవెళ్ళి గొంతు పీసీకి లేదా తాడుతో మెడ చుట్టూ చుట్టి ఊపిరాడకుండా చేసి చంపి తమ పథకంలో బాగంగా ఏ1: సతీష్ మరియు ఏ-3: నక్క వీర స్వామి సూర్య పేటకు వెళ్ళి టీ ఏస్ -05-ఈ ఏస్-4687 నంబర్ గల కారును కిరాయికి తీసుని కట్టంగూర్ వచ్చి, ఏ-3: నక్క వీర స్వామి, మృతునికి ఫోన్ చేసి కారులో నల్గొండ వరకు వెళ్దాం రమ్మని పిలవడంతో ఉదయం అందాజ 11 గంటల సమయంలో మృతుడు కారులో ఎక్కించుకొని నకిరేకల్ మీదుగా నల్గొండకు వెళ్ళినాడు.




ముందుగానే నక్క వీర అనువారిని బస్సులో నల్గొండ రమ్మని చెప్పి. వీరాస్వామి మృతుణ్ణి తీసుకొని కారులో నల్గొండ వచ్చి బస్ స్టాండ్ దగ్గర కలిసి, వారిని కారులో ఎక్కించుకుని, మృతుణ్ణి, నల్లగొండ నుండి కట్టంగూర్ రోడ్డులో తీసుకోవెల్లుచు, మార్గమద్యంలో అందాజ 13.30 గంటల సమయంలో దండెమ్ పల్లి గ్రామ శివారులో వచ్చేసరికి ముందు కూర్చున్న మృతుడి మెడకు వెనుక సీటులో కూర్చున్న ఏ-4: ధనవత్ హనుమా నాయక్, ఏ-5 ధనావత్ సాయి అనువారు ముందుగానే తమతో పాటు తెచ్చుకున్న పూరికోసా తాడు వెనకాల ఈశ్వర్ మెడకు గట్టగా బిగించి, ఊపిరాడకుండా చేసి, మృతుని గొంతుపై కాళ్ళు పెట్టి గట్టిగా నొక్కుతు, చేతులతో గొంతు పై పీసీకి ఊపిరాడకుండా చేసి చంపి, శవాన్ని ఎవరికి అనుమానం రాకుండా మద్యాహ్నం 2.30 గంటల సమయంలో అదే కారులో ముగ్గురు కలిసి మృతుడి శవాన్నిఅనిశెట్టి దుప్పలపల్లి దగ్గర బావి వద్దకు తీసుకోవెళ్ళి అట్టి వ్యవసాయ బావిలో పడవేశినారు. హత్య అనంతరం ఏ-1 సతీష్, ఏ3 నక్క వీరస్వామి కి రెండు తులాల బంగారు గొలుసు, 95 వేల రూపాయలు ట్రాన్సఫర్ చేసినాడు. నేరస్థుల వద్ద నుండి ఈ క్రింద వాటిని స్వాదిన పరుచుకొనైనది,ఒక బంగారు గొలుసు 2 తులాలు,రెండు మోటార్ సైకిల్ లు,20 వేల నగదు,5 సెల్ ఫోన్ లు,ఇట్టి కేసును ఛేదించిన సి. శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ ఇన్స పెక్టర్ అఫ్ పోలీస్, శాలిగౌరారం , తిప్పర్తి యస్.ఐ రాజు మరియు సిబ్బంది ముజీబ్, రాజీవ్, సురేశ్, ఖలీల్ లను డిఎస్పీ అభినందించారు.

## సరస్వతిలో సందడిగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**ఉన్నత ఆశయంతో విద్యాలయ నిర్వాహణ**



కారేపల్లి, మార్చి24(జనంసాక్షి) :
కామేపల్లి క్రాస్‌రోడ్‌లోని సరస్వతి విద్యాలయంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం సందడిగా సాగింది. 2004-05 విద్యాసంవత్సర పదో తరగతి విద్యార్థులు ఇరవై ఏండ్ల అనంతరం కలుసుకోని తమ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సవాసగాళ్ల కబుర్లు, ఆటలు పాటలతో సమ్మేళనం లో సంగడి చేశారు. ఈసందర్భంగా విద్యాలయ కరస్పాండెంట్ నామా రామారావు మాట్లాడుతూ సరస్వతి విద్యాలయంను ఉన్నతాశయం తో ఏర్పాటు చేయటం జరిగిందని ఆ దిశగానే నడిపిస్తున్నట్లు తెలిపారు. విద్యాలయ విద్యార్థులు అనేక రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండటం సంస్థకు గర్వకారణమన్నారు. అనంతరం పూర్వవిద్యార్థులు తమ గురువులను సన్మానించారు. ఈకార్యక్రమంలో శేషు, నారాయణ, రామ్మూర్తి, జానిమియా, భాస్కర్, ఉపేందర్, రమేష్, నిర్వహణ కమిటీ సభ్యులు ఎస్.కే. అహ్మద్‌పాషా, మల్లికంటి కృష్ణమూర్తి, నల్లమోతు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శల పర్వంలో మాజీ ఎమ్మెల్యే

సత్తుపలల్లి,మార్చి24(జనంసాక్షి)
వేంసూరు మండలం, దిద్దుపూడి గ్రామనికి చెందిన జుంజునూరి అనసూర్య ఇటీవల ప్రమాదవశాత్తు గాయాలవ్వగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన మిరియాల మధువర్ధన్ రోడ్డు ప్రమాదానికి గురవ్వగ వారిని పరామర్శించారు. అదేవిధంగా వేరు ప్రమాదంలో గాయాలైన జుంజునురు రఘును పరామర్శించారు. వీరితోపాటు సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, మోరంపూడి శ్రీధర్, మట్ట రవి, రామకృష్ణ, మిరియాల రవి,మల్లయ్య , ఉబ్బల వెంకటేష్, శివకృష్ణ, ప్రసాద్, జగదీష్, గుర్రం శ్రీను, అబ్రహం తదితరులున్నారు.



## మడేలెయ్యా స్వామి ఉత్సవాలు

ఖమ్మంటౌన్,మార్చి24(జనంసాక్షి)
. రజకుల ఆరాధ్య దైవం మడేలెయ్యా స్వామివారి ఉత్సవాలు సందర్భంగా ఖమ్మం జిల్లా మూడవ పట్టణం ఉమెన్స్ కాలేజ్ వెనక భాగంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నుండి మున్నేరు బ్రిడ్జి వరకు బయలుదేరి మున్నేరు ఒడ్డున స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా రజక సంఘ నాయకులు పిల్లుట్ల కృష్ణ వచ్చి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మామిడాల శ్రీనివాస్ , మామిడాల మహేష్ , మామిడాల వెంకటేశ్వర్లు , సట్టు మురళి , అక్కనపల్లి శ్రీకాంత్ , కుమ్మరి కుంట్ల వంశీ , తాళ్ళూరి వెంకన్న , శివ సాయి , బాతరాజు వెంకన్న , పిల్లుట్ల శ్రీనివాస్ , తాళ్ళూరి సత్యం , మామిడాల తిరుపతిరావు , పిల్లుట్ల వెంకన్న , గుడేపు నాగరాజు , గంధం కోట , బాతురాజు చంద్రయ్య , బాతురాజు కనకయ్య తదితరులు పాల్గొన్నారు .

## అన్నం సేవా ఫౌండేషన్లో అన్నదానం..

ఖమ్మం ఆర్సి,మార్చి24(జనంసాక్షి)

బొమ్మ ప్రసాద్ జ్ఞాపకార్థంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో అన్నం సేవ ఫౌండేషన్ లో ఆదివారం సాయంత్రం బొమ్మ నాగేశ్వరరావు దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు... ఈసందర్భంగా బొమ్మా నాగేశ్వరరావు దంపతులు మాట్లాడుతూ... మా తనయుడు బొమ్మ ప్రసాద్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఖమ్మం జిల్లాలో అన్నం సేవా ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని మాతనయుడు ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.. అనంతరం అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మానవీయ హృదయులు అన్నం సేవా ఫౌండేషన్కు బొమ్మ నాగేశ్వరరావు దంపతులు విచ్చేసి.. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం.. అనాద అభాగ్యుల తరపున తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.. ఈకార్యక్రమంలో బొమ్మా నాగేశ్వరరావు దంపతులు బొమ్మ దుర్గ, గజేంద్రుల వేణు, రేఖా, మార్తా సుధీర్, మార్తా ప్రియాంక,తదితరులు పాల్గొన్నారు.

## బావులు చెరువుల వద్దకు వెళ్లొద్దు

చంద్రుగొండ మార్చి 24(జనంసాక్షి ):

మండల ప్రజలకు ఎస్సై మాచినేని రవి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సహజసిద్ధమైన రంగులతో హెూలీ వేడుక జరుపుకోవాలని కోరారు. వాహనదారులపై రంగులు చల్లడం, గుమ్మిగూడిన ప్రాంతాలలో హెూలీ ఆడటం చేయకూడదన్నారు. యువకులు స్నానాలు చేసేందుకు బావులు చెరువుల వద్దకు వెళ్లొద్దని సూచించారు.




## టెట్ ఫీజు ను తగ్గించాలి..

చంద్రుగొండ మార్చి 24(జనంసాక్షి ): మెగా డీఎస్సీ అర్హత పరీక్ష టెట్ ఫీజును వెంటనే తగ్గించాలని మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు డిమాండ్ చేశారు. ఆదివారం నిరుద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సంఘం బాధ్యులు మాట్లాడుతూ.. గతంలో టెట్ ఫీజు తక్కువగా ఉండేదని ఇప్పుడు అధికంగా వసూలు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టెట్ పరీక్షకు అవసరమయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరించాలన్నారు. ఈ సమావేశంలో రాయి రాజా, ఎలమందల శ్రీనివాసరావు, బడుగు కావ్య,కిషోర్, బూరుగు సాయి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం

ఆళ్లపల్లి మార్చి24( జనం సాక్షి)

విజయ నర్సింగ్ హెూమ్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో ఆళ్లపల్లి మండల కేంద్రంలో ని జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి ఎంబిబిఎస్ , డీజీవో మాట్లాడుతూ... పేద ప్రజలు అందరూ హాస్పటల్ కి రాలేకపోవడంతో మేమే గ్రామీణ ప్రాంతాలకు వచ్చి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని. ఉచిత వైద్యంతో పాటు కొన్ని మందులు కూడా పంపిణీ చేశామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శ్యాం కుమార్, డాక్టర్ శంకర్ రావు వ్యాపారస్తులు అబ్బు నాగేశ్వరరావు అల్లపల్లి వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య కో ఆపరేటివ్ డైరెక్టర్ సయ్యద్ హఫీజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ అతహార్, గ్రామీణ వైద్యులు ఎండి ఖాలీద్, సిరి నోముల నరేష్, యాసారపు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జంటకు ఆశీర్వాదం.. జక్కంపూడి కి పరామర్శ పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

తల్లాడ/పెనుబల్లి ,మార్చి24(జనంసాక్షి)



ఇటీవల అస్వస్థతకు గురైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బిల్లుపాడు మాజీ సర్పంచ్ జక్కంపూడి కృష్ణమూర్తిని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. తల్లాడ మండలం బిల్లుపాడు లోని ఆయన నివాసానికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. రంగారావు బంజర లో..: పెనుబల్లి మండలం రంగారావు బంజరలో సోమరాజు సీతారామరావు కుమారుడు పవన్- పావని నూతన వధూవరులను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం ఆశీర్వదించారు. కొత్త జంట రిసెప్షన్ కు హాజరై.. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ దంపతులతో కలిసి దీవించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కీసరి శ్రీనివాసరెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, నవజీవన్, వంగా దామోదర్, వై.నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, బానోత్ నరసింహారావు, దీవిల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ నిర్మూలనా దినోత్సవం సందర్బంగా కొండయ్యకు ఉత్తమ సేవా పురస్కారం..

మధిర ఆర్సి మార్చి 24. (జనంసాక్షి)



ఖమ్మంజిల్లా ప్రధాన హాస్పిటల్ లో ఉన్న జిల్లా క్షయ నిర్మూలన కేంద్రం వద్ద జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అదికారిణి డా. మాలతి అధ్యక్షతన జిల్లా టీబి నిర్మూలన ప్రోగ్రాం అదికారి డా. వరికూటి సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు నందు ఆదివారం ప్రముఖ సామాజిక సేవకులు (మధిర ఆశ మిత్ర )పిహెచ్సి దెందుకూరు ఆరోగ్య పరివేక్ష కులు లంకా కొండయ్యకు సేవా పుష్కరం అందించారు. టీబీ కేసులు ఉన్నవారికి జాగ్రత్తలు చెప్పటం వారికి తగు సేవలు అందించడం, టీబీ పేషెంట్ లకు చికిత్స విధానం గురించి తెలియపరిస్తూ ప్రజల్లో విస్తృతంగా అవగాహన పరుస్తూ జన చైతన్య%శీ% చేస్తున్న%శీ%దుకు డిఎంహెచ్ఓ డా మాలతీ, ఆరోగ్యశాఖ మాజీ జాయింట్ డైరెక్టర్ (విశ్రాంత జేడీ )బి జయ కుమార్, డా. వరికూటి సుబ్బారావు చేతుల మీదుగా ఉత్తమ సేవాపత్రం అందించినారు. లంకా కొండయ్య గతంలో తన కళా బృందం ద్వారా గుజరాత్ నేషనల్ సమ్మిట్ లో తెలంగాణ తరుపున కళా ప్రదర్శన చేసి కేంద్రం రాష్ట్ర అధికారులచే బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే. వీటితో పాటు అనేక ప్రభుత్వ పథకాలు ప్రచారం చేయటం వృత్తి, ప్రవృత్తి లో రాణి%శీ%చి పలువురి మన్ననలు పొందటం అభినందనీయం అన్నారు. ఈ సేవా పురస్కారం అందుకున్న కొండయ్యను మధిర ప్రాంత ప్రముఖులు ఉద్యోగ,ఉపాధ్యాయ, వ్యాపారస్తులు, రైతు సోదరులు రాజకీయ ప్రముఖులు వివిధ ఎన్ జి ఒ సంఘ నాయకులు అభినందనలు తెలిపినారు.

## మతోన్మాద బీజేపీ, మోడీని పార్లమెంట్ ఎన్నికలలో ఓడించడమే భగత్ సింగ్ కి ఇచ్చే నివాళి..

వైరా ,మార్చి24(జనంసాక్షి)

భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా, డి.వై.యఫ్.ఐ,యస్.యఫ్.ఐ,రైతు,వ్య.కా.స ప్రజా సంఘాల వైరా పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక బోడేపుడి భవన్ లో"ప్రజాస్వామ్య పరిరక్షణ దినం"సభనీ డి.వై.యఫ్.ఐ పట్టణ కార్యదర్శి షేక్.నాగుల్ పాషా అద్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. సభ ప్రారంభానికి ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం బోడేపుడి భవన్ నుండి బస్టాండ్ మీదుగా రింగ్ రోడ్డు సెంటర్ వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ,దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన వీరులు వారన్నారు.జలియన్ వాలీబాగ్ దురంతంతో ప్రభావితమైన ఆయన జీవితం.స్వాతంత్ర్యం కోసం పార్లమెంటు పై పొగబాంబు లతో దాడి చేసి బ్రిటీష్ వాడిని భయపెట్టాడన్నారు. తన సిద్ధాంతాలను కోర్టు నుంచి ప్రజలకు చేరవేసేందుకు ఉపయోగించుకున్నారు. మతోన్మాదం ఈ దేశానికి చాలా ప్రమాదకరమైనదని నాడే ఆయన చెప్పారన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పౌరసత్వ చట్ట%శీ% సిఏఏ అమలు చేస్తూ ప్రజలను మతాలవారీగా విడదీసి ఎన్నికల్లో లబ్ది పొందాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని,ఈ మతోన్మాద ఆలోచనలు తిప్పి కొట్టాలని అన్నారు. భగత్ సింగ్ ఉరిశిక్ష సమయంలో నూ భయపడలేదని నేను పోతే నాలాంటి భగత్ సింగ్ లు వేలాది మంది



పుడతారు. ఈ దేశాన్ని బ్రిటిష్ వాడి దాస్య స్రృంఖలాల్లో నుంచి కాపాడుకుంటారని చెప్పారన్నారు.ఈ దేశంలో కుల ,మత ,పేధ ,ధనిక తారతమ్యాలు లేకుండా బ్రతకాలంటే సోషలిజమే మార్గమని చెప్పారన్నారు. ఆయన ఆశయ స్ఫూర్తి ని ముందుకు తీసుకెళ్తు సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. బీజేపీ,మోడీ నిజమైన దేశభక్తులైతే భగత్ సింగ్ కి భారతరత్న ఎందుకు ప్రకటించలేదని, భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్దులు, యువత పోరాడాలనీ వారు పిలుపునిచ్చారు.అందుకే వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బీజేపీ, మోడీని ఓడించడమే భగత్ సింగ్ కి ఇచ్చే నివాళి అన్ని భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాధంపై,సామ్రాజ్యవాదం లకు వ్యతిరేకంగా పోరాడాలనీ వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో , తెలంగాణ రైతు రైతు సంఘం నాయకులు చింతనిప్పు.చలపతిరావు, పైడిపల్లి సాంబశివరావు,మాజి ఎంపీపీ బొంతు.సమత, గుమ్మా నరిసింహరావు, నారికొండ అమరేంద్ర, మందడపు రామారావు, డివైఎఫ్ఐ నాయకులు మాడపాటి సుజాత,చిత్తారు మురళి,రామారావు, ఎస్ ఎఫ్ ఐ నాయకులు ప్రేమ్ పుప్పాల నాగరాజు, నాగిరెడ్డి, సిఐటియు నాయకులు అనుమోలు రామారావు సుంకర సుధాకర్ తోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై నాగుల్ మీరా

చింతకాని, మార్చి 24 (జనం సాక్షి)



ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగను జరుపుకోవాలని చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగుల్ మీరా అన్నారు. పోలీస్ ఖమ్మం కమిషనరేట్ గారి ఉత్తర్వుల ప్రకారంగా రహదారులు, బహిరంగ ప్రదేశాలలో గుర్తు తెలియని వ్యక్తులపై,వాహనాలపై రంగులు చల్లకూడదని ఓ ప్రకటనలో తెలియజేశారు. గ్రామాలలో ప్రధాన కూడళ్లలో మైకులు, డీజేలు, సౌండ్ బాక్సులు పెట్టి ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించరాదని, డీజే లకు మైకులకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. బైకులపై ర్యాలీలు మరియు గుంపులు గుంపులుగా ఉండటం చేయరాదు ఎటువంటి న్యూసెన్స్ చేస్తే సహించేది లేదని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చింతకాని ఎస్సై హెచ్చరించారు.

### ప్రియదర్శినిలో రంగస్థల శిక్షణా తరగతులు..

ఖమ్మం రూరల్ మార్చి 24(జనం సాక్షి )

ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ మహిళల కళాశాలలో శనివారం రంగస్థలం శిక్షణ తరగతులు ప్రత్యేక ప్రముఖ రంగస్థల దర్శకుడు శ్రీనివాస్ దెంచనాల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఆధునిక నాటకాలు దేశమంతటా తెలుగులో ప్రదర్శిస్తున్నామని,50 మంది బీటెక్ మరియు డిగ్రీ విద్యార్థినీ విద్యార్థులకు ఈ శిబిరంలో థియేటర్ ను ఏ విధంగా వారు వ్యక్తిత్వ వికాసానికి, అకడమిక్ అభివృద్ధికి , సామాజిక స్పృహ చింతనకు ఏ విధంగా ఉపయోగించుకో వచ్చునో రకరకాల థియేటర్ గేమ్స్ , ఇంప్రవైజేషన్స్ , మోనో లాగ్స్ , సోలో ప్రదర్శనల, స్టోరీ నారేషన్స్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. నటీనటులకు ఒక్క శరీర సౌందర్యం ఉంటే సరిపోదని గొప్ప నటన ప్రదర్శనకు నటీనటులు తమ దేహాన్ని హృదయాన్ని మెదడును సృజనాత్మకంగా ఉపయోగించాల్సి వుంటుందని, విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. కేవలం విద్యార్థినీ విద్యార్థుల కొరకు తాను డిజైన్ చేసి కొన్ని వేల మంది విద్యార్థిని విద్యార్థులను అటు నటనలోనూ ఇటు విద్యార్థిని విద్యార్థులు తమ అంతరంగంలో శక్తివంతులుగా తయారు కావడం కోసం “అంతర్నాటకం” అనే కాన్సెప్ట్ ను విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థినీ విద్యార్థులు శిబిరం ముగింపులో నేర్చుకున్న అంశాలను వాడుకొని వాళ్ళకి వాళ్ళే విభిన్న సంఘటనలు, కథలు ఆధారంగా సృజించిన మూడు లఘు నాటకాలు ప్రదర్శించారు. కళాశాల అధ్యాపక బృందం, స్టాఫ్, యాజమాన్యం ఈ నాటకాలు వీక్షించి నటీ నటులను, శ్రీనివాస్ అభినందించారు.ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్ ప్రముఖ కవి మువ్వా శ్రీనివాస్ రావు,డైరెక్టర్ అట్లూరి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి మండల ప్రజలకు హోళీ శుభాకాంక్షలు ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



కొండమల్లేపల్లి మార్చి 24 జనం సాక్షి :
కొండమల్లేపల్లి మండల ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రంగుల హోలీ పండుగ అందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు, ఆయురారోగ్యాలను ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు ప్రకృతి ప్రసాదించే సహజ రంగులతో హోలీ పండుగ జరపుకోవడమే పండుగ పరమార్ధమన్నారు సహజ రంగుల్లో ఔషధాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు కృత్రిమ రంగులతో పండుగ పరమార్ధాన్ని ప్రశ్నార్ధకం చేయవద్దని కోరారు అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సంతోషంగా సాగాలనే సందేశాన్ని హోలీ రంగుల పండుగ ఇస్తుందని ప్రకృతి మెచ్చే రంగులతో హోలీని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని భిన్నత్వంలో ఏకత్వానికి నిలయమైన భారత్‌లో ప్రతి ఏటా అనేక పండుగలను జరుపుకొంటారని అయితే రంగుల పండుగ హోలీకి వీటిలో ప్రత్యేక స్థానం ఉందని ప్రజలందరినీ కలిపే పండుగగా చెప్పుకునే హోలీని దేశంలోని అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకొని ఒకరిపై ఒకరు రంగులు జల్లుకొని ఉత్సాహంగా సంబరాలు చేసుకుంటారన్నారు రంగుల హోలీ ప్రతి ఇల్లు ఆనందమయం కావాలన్నారు యువకులు హోలీ ఆడిన తర్వాత కాలువలు, చెరువులకు ఈతకు వెళ్ళద్దని సరదా మాటున ప్రమాదం పొంచి ఉంటుందని తల్లిదండ్రులు పిల్లలను ఈతకు వెళ్లకుండా నియంత్రణ చేయాలని అన్నారు

## నేడే వెంకటేశ్వర స్వామి కళ్యాణం






కోదాడరూరల్ ,మార్చి 24(జనం సాక్షి ) కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మరబండ పాలెం లోసుమారు గా 1000 సంవత్సరాల క్రితం తూర్పు నుండితెల్ల గుర్రంపై వచ్చి వెంకటేశ్వర స్వామి ఇక్కడ వెలిశాడు. ఇక్కడ ప్రత్యేకతలు కొలిచిన వారికి కొంగుబంగారమై కోరికలు తీర్చటం ఈ స్వామి ప్రత్యేకతని భక్తుల నమ్మకం, కళ్యాణం, విదేశాలలోకి వీసా ప్రాసెస్, సంతాన ప్రాప్తి మొదలగు అన్ని జరుగుతాయని వారి నమ్మకం 1912లో పులి రూపంలో శ్రీ వెంకటేశ్వర స్వామి అప్పటి కాలంలో రాజు చందులాల్ బహదూర్ కి పులి రూపంలో కలలో కనిపించాడట. అప్పట్లో దీపరాధన రాజు ద్వారానే జరిగేది, అఖండ దీపం ముంతకల్, రోజీన పథకం కింద ఏర్పాటు చేసే వారట. ఈ దేవస్థానమునకు 132, సర్వే నెంబరు లో 54 ఎకరాల దేవాలయ భూములు కూడా కలవు, దేవుడు వెలిసినటువంటి బండ. 24.ఎకరాలా విస్తీర్ణంలో అవరించి ఉంది అని అక్కడి వేద పండితులు చెబుతున్నారు. ఈ బండ గుర్రపు ఆకారంలో కనిపించేదట, ఈ దేవాలయం దేవాదాయ శాఖలో విలీనం కూడా అయిందట కానీ పూస్తాయిలో అభివృద్ధి జరగటం లేదని పూజలు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త చైర్మన్ వేణుగోపాల చార్యులు, మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తుమ్మల వెంకట చలపతి లు అన్నారు. రేపు హోలీ రోజున జరగబోయే వెంకటేశ్వర స్వామి కళ్యాణమునకు సుమారు పదివేల మంది భక్తులు హాజరుకానున్నట్టు వారు తెలిపారు. చుట్టుపక్కల గ్రామల్లో పెద్దలు భక్తులు అందరూ చందాల రూపంలో సేకరించి దేవాదాయ శాఖకు 10 లక్షల రూపాయలు డిపాజిట్ కింద చేస్తే 40 లక్షలు ప్రభుత్వం నుండి వస్తది అప్పుడు పూర్తిస్థాయిలో అభివృద్ధి జరుగుతుందని దానికి దాతలు గాని భక్తులు అందరు సహకరించాలని చైర్మన్ మరియు ఈవో అందరు కూడా కోరు చున్నారు. ఇట్టి కార్యములు ధర్మకర్తలు అప్పలాచార్యులు, లక్ష్మణాచార్యులు శ్రీనివాసచార్యులు వేణుగోపాలచార్యులు. వీరి సమక్షంలో జరుగుతాయి.

## తీదేడులో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు..



చింతపల్లి మార్చి 24(జనం సాక్షి) మండల పరిధిలోని తీదేడు (వెంకటం పేట ) గ్రామ సమీపంలో గత రెండు వందల సంవత్సరాల క్రితం పూర్వీకులు నెలకొల్పిన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి ప్రారంభం కానున్నాయని ఆలయ పూజారి, సురభి సత్యనారాయణ మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం రాత్రి శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు చేసి రాత్రి 12 గంటల సమయంలో ఉత్సవ విగ్రహాలను గుట్టపైకి ఆలయ ప్రవేశం చేయనున్నారు. సోమవారం25న ఉదయం 6 గంటలకు గుట్టపై శివాలయంలో అభిషేకాలు, సామూహిక వ్రతాలు ప్రారంభం కానున్నాయి. సాయంకాలంగుట్టపై భజన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. 26 మంగళవారం అభిషేకాలు గండ దీపాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 27 బుధవారం సాయంకాలం శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం చేపటనున్నారు 28న వనవాస కార్యక్రమం, 29న ఉదయం 9 గంటలకు స్వామివారి రథోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు అనంతరం గ్రామంలో వసంతోత్సవ కార్యక్రమం సాయంకాలం హెరీలీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సాయంకాలం స్వామివారి మంగళహారతి జాతర ముగింపు ఉత్సవ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ నియోజకవర్గ వివిధ పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నవారు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు వేలాదిగా తరలివచ్చి స్వామి వారి ఆశీస్సులు అందుకోవాలని అన్నారు.,



## రోడ్డు ప్రమాదంలో కారు ఢీ-వృద్ధురాలు మృతి

**రోడ్డు ప్రమాదానికి అతివేగమే కారణమన్న స్థానికులు**

దేవరకొండ జనం సాక్షిమార్చి 24
దేవరకొండ పట్టణంలో ఓ వృద్దురాలు రోడ్డు ప్రమాదంలో కారు డి కొనడంతో మృతి చెందిన సంఘటన ఆదివారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో జరిగింది. ప్రత్యక్ష స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి వైజాగ్ కాలనీ కి వెళ్తున్న ఓ కారులో ఐదుగురు ఆకతాయిలు అతివేగంతో వెళు తుండగా ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి రోడ్డు పక్కనే ఉన్న పాధచారుల పైకి కారు ఒక్కసారిగా దూసుకెల్లడంతో నెమలిపూర్ తండాకు చెందిన వృద్ధురాలు రమావత్ నీరి వయసు 70 అక్కడికక్కడే మరణించింది. మరో మహిళ శారదకు తీవ్ర గాయాలయ్యాయి. మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## స్వీపర్ యాదయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన:ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్



ఆత్మకూర్(ఎం) మార్చి 24 (జనంసాక్షి) అనారోగ్యంతో మృతి చెందిన మండల పరిషత్ కార్యాలయ స్వీపర్ ఎలిమినేటి యాదయ్య మరణించారు వారి పార్ధివ దేహానికి పూలమాల వేసి నివాళు లుఅర్పించిన స్థానిక ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ వారి సేవలను గుర్తు చేస్తూ మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 20 వేల రూపాయల ఆర్ధిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ ఎంపిడిఓ కార్యాలయంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహించిన జ్ఞానప్రకాష్ ప్రస్తుత సుపెరిండెంట్ జాకబ్ మార్టిన్ రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం కుమ్మరులని గుర్తించి కుమ్మర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మార్చి 24 (జనం సాక్షి)
తుర్కపల్లి మండల కేంద్రంలోని జె ఎం గార్డెన్ ఫంక్షన్ హాల్లో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మండల కమిటీ అధ్యక్షుడు జీవిలికపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కుమ్మర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అన్నిరంగాల్లో వెనకపడ్డ కుమ్మర్ల కులాన్ని గుర్తించి, కుమ్మర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మర్లను రాజకీయాలకు తమను ఓటు బ్యాంకు గానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సమాజంలో తమ కులానికి గుర్తింపు లేదని, కులవృత్తిని నమ్ముకొంటు జీవనం కొనసాగిస్తున్న కుమ్మర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మండల కేంద్రంలో కుమ్మర్ల కులసంఘం భవనానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా సుమారు 200 మంది ఈ సమావేశానికి హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవిలికపల్లి శ్రీనివాస్, జివిలికపల్లి మహేష్ ,దేవరుప్పుల ఐలయ్య,మల్లేష్,జాగిల్లాపురం సత్యనారాయణ, నాగాయపల్లి శివరాములు,కొలనుపాక కొండల్,తీగుళ్ల బాలక్రిష్ణ, రేణికుంటా భాస్కర్, ఇంద్రపాల కృష్ణ,రాములు,ఆనంద్,కరుణాకర్, రామచంద్రయ్య, కొలనుపాక బాల్ రాజ్,అరవింద్,సత్యనారాయణ, శ్రీశైలం, ఆగయ్య,రాజయ్య,బాలక్రిష్ణ, దశరథ, రవి,రాములు,నర్సింహులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లోకసభ అభ్యర్థి క్యామా మల్లేష్ ని భారీ మెజార్టీతో గెలిపించాలి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్



ఆత్మకూర్(ఎం) మార్చి 24 (జనంసాక్షి) లోకసభ ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఉద్యమ నాయకుడు బీసీ బిడ్డ క్యామా మల్లేష్ కి అవకాశం ఇచ్చిన కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలియజేసిన ఆత్మకూరు బిఆర్ఎస్ మండల నాయకులు ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది రెండు లక్షల రుణమాఫీ గృహలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూపాయలు రెండు లక్షల రుణమాఫీ ఇప్పటివరకు అందని రైతుబంధు రాష్ట్రంలో కరెంటు కోతలు పంటలు ఎండిపోయి రైతులు బాధపడుతుంటే పట్టించుకోని అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అదేవిధంగా ఉద్యమ నాయకుడు అయిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ ని అధిక మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకన్న గౌడ్ మాజీ రైతుబంధు మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి మాజీ రైతుబంధు జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి మాజీ మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి బూడిది శేఖర్ గౌడ్ ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న మండల సీనియర్ నాయకులు సోలిపురం ఉపేందర్ రెడ్డి సోలిపురం రామ్ రెడ్డి కోరే బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెన్నకేశవస్వామి వారి కళ్యాణ వేడుకలు



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో 120 వార్షిక అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి శ్రీదేవిభూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు.ముందుగా ఎదుర్కోలు నిర్వహించి బొడ్రాయి చౌరస్తాలో కళ్యాణ మండపానికి స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. కేరళా సాంప్రదాయ రీతిలో బేరి చప్పుళ్లు, మహిళల కోలాటాలు, డీజే పాటలతో వైభవంగా వేడుకలు జరుపుకున్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆదివారం దేవాలయంలో హెూమం, నిత్య పూర్ణాహుతి, బలిహరణ నిర్వహించిన అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజబాబు రెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త ఉమ్మెంతల ఆహ్లాదరావు, ఉమ్మెంతల హరిప్రసాదరావు, అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు, దరూరి రాఘవాచార్యులు, గోమఠం రాఘవాచార్యులు, డైరెక్టర్లు చెరుకుపల్లి కృష్ణయ్య, మంగపండ్ల మల్లికార్జున్, కుమ్మరికుంట్ల జానయ్య, చెరుకుపల్లి సైదమ్మ, గంపల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన గుమ్ముల మోహన్ రెడ్డి



నల్గొండటౌన్, మార్చి 24(జనంసాక్షి)
నల్లగొండ పట్టణం క్రాంతి నగర్ కి చెందిన విజయలక్ష్మి కు అనారోగ్యం నిమ్మితం చికిత్స చేయించుకొనుటకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో వచ్చిన 90,000/- తొంబై వేల రూపాయల ఎల్ఓసి ని వారికి కుటుంబానికి అందజేసిన నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో 20 వార్డు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అల్లి సుభాష్ యాదవ్, మోహన్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్రేన్ ఢీకొని బాలుడు మృతి ఎస్ఐ రామ్మూర్తి

కొండమల్లేపల్లి మార్చి 24 జనం సాక్షి :



ఇంటి ముందు ఆడుకుంటూ రోడ్డుపైకి రాగ అటుగా వెళ్తున్న క్రేన్ ఢీ కొట్టిన ఘటనలో అభం శుభం ఎరుగని రెండేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి మండలంలోని బాపూజినగర్ వద్ద 167 జాతీయ రహదారిపై చోటు చేసుకుంది మండలంలోని రాముని గుండ్లతండాకు చెందిన రమావత్ బాలు పార్వతి దంపతులు మూడేళ్లుగా బాపూజీనగర్ లో నివాసముంటున్నారు తల్లి పార్వతి కిరాణం దుకాణం నిర్వహిస్తుండగా తండ్రి బాలు సంతలో మేకలు, గొర్ల బేరం చేస్తుంటాడు ఆదివారం కావడంతో అప్పుడే సంత నుంచి వచ్చిన తండ్రి ఎదురుగా వచ్చిన తన కుమారున్ని ఎత్తుకుని ముద్దాడి ఇంటి లోపలికి వెళ్లాడు రోజు మాదిరిగానే ఇంటి ముందు ఆడుకుంటాడులే అని తల్లిదండ్రులు ఇంట్లో సంతలో జరిగిన వ్యాపారం గురించి మాట్లాడుకుంటుండగానే ఈ ఘటన చోటు చేసుకుంది. అప్పుడే తన సంక నుంచి దిగిన కుమారుడు పది నిముషాల లోపే మృత్యువాత పడటంతో బాలుడి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు బాలుడి తండ్రి బాలు ఫిర్యాదు మేరకు రేసు నమోదు చేసుకుని ఫిర్యాదు జరుపుతున్నట్లు కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.




## మాజీ ఎంపీ ధర్మ బిక్షం ఆశయాలను సాధించాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
స్వాతంత్ర సమరయోధులు,తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మ బిక్షం ఆశయాలను సాధించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ధర్మబిక్షం భవనంలో జరిగిన సిపిఐ పట్టణ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన అంతమొందించాలనే ఆలోచనలతో, లక్షలాది పేద ప్రజల హక్కులను స్వేచ్ఛను కాపాడాలని, చీకటి జీవితాల నుండి వారిని రక్షించడానికి ఉద్యమించాలన్న ఆలోచనలతో, దోపిడీ దౌర్జన్యాలను వెట్టిచాకిరిని బానిస బతుకును ఎదిరించడానికి గుండె ధైర్యంతో ఉక్కుపిడికిళ్లను బిగించి నిజాం, నిరంకుశ పాలనను అంతముందించడానికి ఉద్యమాలను నడిపిన గొప్ప వ్యక్తి ధర్మబిక్షం అని కొనియాడారు.ఈ నెల 26న ధర్మబిక్షం 13 వర్ధంతిని సిపిఐ పట్టణ కమిటీ ఆఫీసులో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్మికులు, కర్షకులు, పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజనలు అభిమానులు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దోరెపల్లి శంకర్,చామల అశోక్ కుమార్,నిమ్మల ప్రభాకర్, దీకొండ శ్రీనివాస్, తోట నరసయ్య, బూర సైదులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా వైన్స్ లో చోరీ

యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మార్చి 24 ( జనం సాక్షి)
తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం అర్ధరాత్రి దుర్గా వైన్స్ లో చోరీ జరిగింది. . వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని దుర్గా వైన్స్లో అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో గుర్తుతెలియని దుండగులు వైన్స్ షెటర్ తాళాలు పగలగొట్టి షేటర్ ని పైకి లేపి వైన్స్ లోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. సుమారు 2 లక్షల 50 వేల రూపాయల నగదును దొంగలించినట్లు, సంఘటన స్థలానికి పోలీసులు , క్లూస్ టీమ్ చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు.







## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ

నేరేడుచర్ల (జనంసాక్షి):
నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల మున్సిపాలిటీలోని జాన్ పహాడ్ రోడ్డులో కుట్టు మిషన్ వృత్తిగా ఎండలో పని చేస్తున్న పేదవాడైన ఎస్కే బషీర్ కు ఆదివారం లయన్స్ క్లబ్ ద్వారా గొడుగును పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ద్వారా ఇప్పటికీ 12 గొడుగులను నేరేడుచర్ల, గరిడేపల్లి మండల కేంద్రాలలో పేదలకు 20 వేల రూపాయలు వెచ్చించిన గొడుగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా పేదలకు గొడుగులను పంపిణీ చేసి వారిని ఎండల బారి నుండి రక్షిస్తుందన్నారు. కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, డిస్టిక్ చైర్పర్సన్ బట్టు మధు, క్లబ్ పూర్వ అధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్, కందిబండ శ్రీనివాస్ రావు, క్లబ్ సభ్యులు వల్లూరు శ్రీనివాస్ రావు, మూలగుండ్ల వెంకటరెడ్డి, కర్రీ సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

మండల కేంద్రంలో పలు నియామక పత్రాలను అందజేత భారతీయ జనతా పార్టీ తుర్కపల్లి మండల కార్యదర్శిగా ఎలుగల భాను ప్రసాద్ ,మండల అధికార ప్రతినిధిగా కందుకూరి వేణు నియమితులయ్యారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బానోత్ శత్రు నాయక్ వారికి నియామక పత్రాన్ని అందజేశారు. మాకు కట్టబెట్టిన ఈ పదవికి కట్టుదిట్టంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. మా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, డొంకెన రాజు గౌడ్, మేకల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వశక్తితో ఎదగాలి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

కొండమల్లేపల్లి మార్చి 24 జనం సాక్షి :



యువత తమ స్వశక్తితో ఎదగాలని పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధ రెడ్డి అన్నారు ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగాల కోసం పాకులాడి సమయం డబ్బు వృధా చేసుకోకుండా చిన్నచిన్న కంపెనీలు సొంత వ్యాపారాలు ఏర్పాటు చేసుకొని ఉన్నతంగా ఎదగాలని పది మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరాలని ఆయన అన్నారు ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలో హైదరాబాదు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన నరేష్ వాహన సర్వీసింగ్ సెంటర్ ను ప్రారంభించి మాట్లాడారు హైడ్రాలిక్ సిస్టం తో పాటు నూతన సదుపాయాలు కల్పించి వాహన సర్వీసింగ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఉట్కూరి వేమన్ రెడ్డి బొడ్డుపల్లి శంకర్, ఏరుకొండ రాము, బూడిద వెంకటయ్య, మురళి, శివ, బూడిద మల్లేష్, నరేందర్, గిరి ,బొడ్డుపల్లి నరేష్ ,పిల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు



పెన్ పహాడ్, మార్చి 24 (జనం సాక్షి) : మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల చర్చిలలో మట్టల ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యేసుక్రీస్తు పునరుద్దానుడు, అనే ఆయన ప్రపంచ శాంతి దూత అని లోకమునకు ఏసుక్రీస్తు లోక రక్షకుడని క్రైస్తవులు కొనియాడారు, మట్టల ఆదివారం సందర్భంగా ఈత మట్టలు, రంగురంగుల పూలను తీసుకొచ్చి మట్టలకు గుచ్చి పురవీధులలో హెూసన్నా జయమే అంటూ పాటలు పాడుకుంటూ వేడుకలు నిర్వహించారు, అంతకుముందు చర్చిలలో మట్టల ఆదివారం సందేశాన్ని ఆలకింప చేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్లు సంఘ పెద్దలు యేసు రత్నం, ఒగ్గు సామ్యేల్ సుధా, పొడ పంగి సునీల్ శోభ , బొక్క ఏలియా రాజ్, జాన్ ప్రకాష్, దేవదానం, సలిగంటి రత్న కుమార్ స్వప్న, రాజరత్నం ఒగ్గు ప్రవీణ్ సువర్ణ, వగ్గు పాల్గుణ ,ఒగ్గు నాగరాజు, ఒగ్గు ఆకాంక్ష, తదితరులు పాల్గొన్నారు...